సౌర వ్యవస్థ (సోలార్ సిస్టమ్)

పల్లవి : భూమి పైన ఆకాశంలో సూర్యుడే రారాజు
ఆ సూర్యుని చుట్టూతా ఎనిమిదే గ్రహాలు ॥భూమిపైన॥

చరణం: గ్రహాలుపగ్రహాలు గ్రహశకలాలు ఉల్కలు
మరుగుజ్జు గ్రహాలు మరియు తోక చుక్కలు
లెక్కలేనన్ని ఖగోళ వస్తువులూ...
లెక్కలేనన్ని ఖగోళ వస్తువులూ
సూర్యుని చుట్టూతా పరిభ్రమించుచుండు ॥భూమిపైన॥

చరణం: సూర్యుని చుట్టూ ని ర్ణీత కక్ష్యలో తిరుగుతూ
నిర్ధిష్ట బరువు పరిమాణమున్నదే గ్రహము ॥సూర్యుని॥
ఆ గ్రహాల చుట్టూ తిరిగేటి వస్తువులూ...
ఆ గ్రహాల చుట్టూ తిరిగేటి వస్తువులు
ఉపగ్రహాలు అవే చందమామలు ॥భూమిపైన॥

చరణం: సూర్యునికి దగ్గరున్న చిన్న గ్రహం బుధుడు
యురేనస్ నెప్ట్యూనులు చిట్ట చివరి గ్రహాలు ॥సూర్యునికి॥
అరుణ గ్రహం అంగారకుడూ...
అరుణ గ్రహం అంగారకుడు
పెద్ద గురుడు పసుపు శని వేడి గ్రహం శుక్రుడు ॥భూమిపైన॥

చరణం: బుధ శుక్ర గ్రహాలకు లేవు చందమామలు
కుజుని చుట్టు తిరిగేవి రెండే ఉపగ్రహాలు ॥బుధ॥
భూమికున్న చందమామ ఒక్కటే నెలరాజూ...
భూమికున్న చందమామ ఒక్కటే నెలరాజు
బుధ శుక్ర భూమి కుజులే అంతర గ్రహాలు ॥భూమిపైన॥

IGNITE PHYSICS * IGNITE BRAIN CENTER * ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

చరణం: అధిక ఉపగ్రహాలు పెద్దవైన సైజులు
ఆస్టరాయిడ్ బెల్టుకు అవతలున్న గ్రహాలు ॥అధిక॥
అందమైన టోపీల వలయాల గ్రహాలూ...
అందమైన టీపీల వలయాల గ్రహాలు
వాయు రూప నిర్జీవ బాహ్య గ్రహాలు ॥భూమిపైన॥

చరణం: సూర్యుని నుండి మూడవది మన మాతృ భూమి
జలయుత జీవ గ్రహం మన జన్మ భూమి
నీలి ఆకుపచ్చ గ్రహం మన తల్లి భూమి
సరియైన వాతావరణం మనమున్న భూమి

నదులూ సముద్రాలూ నాణ్యమైన వనరులు
నిధులూ నిక్షేపాలూ సహజ శక్తి సంపదలు

ఈ భూమికి చైతన్యం అందించును సూర్యుడు
అందుకే అయినదిది సౌరకుటుంబం
సౌరకుటుంబం ॥భూమిపైన॥

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com